Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ స్పాట్ ఎడిషన్

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com హైదరాబాద్ సోమవారం 23.09. 2024

# కీసర మండలంలో అరాచకం..

## విచ్చల విడిగా పంక్షన్ హాల్స్ నిర్మాణం

- కీసర మండలంలో అరాచకం
- బరితెగించిన అక్రమార్కులు...
- విచ్చల విడిగా పంక్షన్ హాల్స్ నిర్మాణం
- హెచ్ఎండీఏ అనుమతులు నిల్...
- ఎకరాలకొద్ది అక్రమ నిర్మాణాలు ..
- కోట్లల్లో ఫీజులు ఎగవేత..
- నోటీసులు జారీ చేసినా డోంట్ కేర్ అంటున్న నిర్మాణదారులు...
- మంత్రుల పేర్లు చెప్పి చెలామణి అవుతున్న వైనం...
- టీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వనంగా మారిందంటున్న స్థానిక ప్రజలు...
- కూల్చి వేతలు కలెక్టర్ పైనే ఉంటుందన్న నెటిజన్లు...







ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతల పేర్లు చెప్పి పబ్బం గడుపుకునే కొందరు గల్లి నాయకులు ఓ అడుగు ముందుకేసి మంత్రులు సీతక్క , శ్రీధర్ బాబుల పేర్లు చెప్పి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్నారు... భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని వారికోసం నికర ఆదాయ వనర్లుగా ఎంచుకున్న ఫంక్షన్ హాల్స్ నిర్మాణాల వ్యవహారంలో హెచ్ఎండీఏ కు చెల్లించాల్సిన కోట్ల రూపాయలు ఎగేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారు..

**తెలంగాణవీణ, కీసర :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాల, రాంపల్లి దాయార లో అక్రమ నిర్మాణ దారులు అరాచకాన్ని సృష్టిస్తున్నారు. చీర్యాల గ్రామ పంచాయతీ దమ్మాయిగూడ మున్సిపాలిటీలో , రాంపల్లి దయారా నాగారం మున్సిపాలిటీలలో విలీనం అయ్యాయి. దీనితో పొందాల్సిన హెచ్ఏండీఏ అనుమతులు గాలికొదిలేసి ఎకరాల కొద్ది విస్తీర్ణంలో రెండు ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు సాగిస్తూ అధికారులకే సవాల్ విసురుతున్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే 14 శాతం ఎల్ఆర్ఎస్ కింద ప్రభుత్వానికి చెల్లించి నిర్మాణ అనుమతులు పొందాల్సి ఉంటుంది. కాని ఇక్కడ చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకొనే గ్యాంగ్ తయారైంది.. రెండు ఫంక్షన్ హాల్స్ నిర్మాణ అనుమతులు కోసం ప్రభుత్వానికీ చెల్లించాల్సిన సుమారు రూ 4 కోట్ల రూపాయలు ఎగేసి ఏసీఫంక్షన్ హాల్స్ కొరకు అక్రమ నిర్మాణాలు యధేచ్చాగా సాగిస్తున్నారు. హెచ్ఏండీఏ అనుమతులున్నాయంటూ సదరు నిర్మాణదారులు బుకాయిస్తూ అక్రమాలకు తెగబడుతున్నారు. సర్వే నెంబరు 112 లో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణంతో హెచ్ఏండీఏ ఖజానాకు బారీగా గండి కొడుతున్నారనీ స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి నారాయణగౌడ్ రెండు నోటీసులు జారీ చేయగానే మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబుల పేర్లు చెప్పి నోరు నొక్కే ప్రయత్నం చేయటం కొసమెరుపు . కానీ అంతలోనే 3.9.2024న గ్రామపంచాయితీలను మున్సిపాల్టీలలో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేయడంతో చీర్యాల గ్రామపంచాయితీని దమ్మాయిగూడ మున్సిపాలీలో విలీనం చేశారు. రాంపల్లి దయార, గోదుమకుంట గ్రామపంచాయితీలను నాగారం మున్సిపాల్టీలో విలీనం చేశారు. చీర్యాల, రాంపల్లిదయారలోని ఈ రెండు ప్రాంతాల్లో యథేచ్ఛగా బారీ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

### ఫైర్ సేఫ్టీ, విద్యుత్, వాటర్ సప్లయి అనుమతులు నిరకరించాలి..

ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఎగేసిన ఈ రెండు ఫంక్షన్ హాల్స్ కు ఎటువంటి అనుమతులు లేవు కాబట్టి ఫైర్ సేఫ్టీ, విద్యుత్, వాటర్ సప్లయి వంటి వాటికోసం ఆర్జీ పెట్టుకుంటే సంబధిత అధికారులు ఆ ఆర్జీలను పరిగణనలోకి తీసుకోకుండా నిరకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### టీ ఆర్ ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వాన్నం...

టీఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురు పేర్లు చెప్పి చెలామణి అయేవారు.. కానీ ఇక్కడ గల్లి లీడర్ కూడ పెత్తనం చేలాయించటంతో ప్రభుత్వం పరువు పోతుందని , పది సంవత్సరాల దన దాహాన్ని తీర్చుకొనే ప్రయత్నంలో విశిక్షణ కోల్పోతున్నారని రాజకీయ విశ్లేషకుల సైతం ఆక్షేపిస్తున్నారు. ఆదిలోనే ఇలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోక పోతే మనుగడ కోల్పోయి బీ ఆర్ ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

### కలెక్టర్ స్పందించాలని అంటున్న నెటిజన్లు...

కీసర మండలంలో ఛీర్యాల, రాంపల్లి దయార లో ప్రభుత్వ అనుమతులు లేకుండా సుమారు రూ 4 కోట్ల రూపాయలు ఎగేసి అక్రమంగా నిర్మిస్తున్న రెండు భారీ ఫంక్షన్ హాల్స్ కూలగొట్టి మంత్రుల పేర్లు చెప్పి చెలామణి అవుతున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలుకోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం

**తెలంగాణవీణ, సినిమా :**



సూపర్ స్టార్ మహేష్ బాబు నమ్రత శిరోద్కర్ దంపతులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా మహేష్ బాబు దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి భారీగా రూ.50 లక్షల విరాళం అందజేశారు. తెలంగాణలో ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదల వల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అపార నష్టం వాటిల్లింది.. పంటలు నీటమునిగాయి.. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.. దీంతో పునరావాస కార్యక్రమాలకు ప్రభుత్వం విస్తృతంగా కృషిచేసింది.. అంతేకాకుండా విపత్తు నుంచి బయటపడేందుకు సాయం అందించాలని కోరింది.. అయితే.. విపత్తు సమయంలో పునరావాస కార్యక్రమాలకు, సహాయం అందించేందుకు పలువురు ప్రముఖులు, టాలీవుడ్ హీరోలు ముందుకొచ్చారు. వరద సహాయాన్ని అందించేందుకు మహేష్ బాబు సైతం స్పందించి ముందుకు వచ్చారు. వరదల సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎం సహాయ నిధికి చెరొక 50 లక్షల చొప్పున సాయాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మహేష్ బాబు నమ్రత శిరోద్కర్ దంపతులు రేవంత్ రెడ్డిని కలిసి రూ.50లక్షల చెక్కును అందజేశారు.

# ముంబయి నటి కేసు

## - వైఎస్సార్సీపీ నేతరిమాండ్

**తెలంగాణవీణ, జాతీయం :**



ముంబయి నటి కాదంబరీ జెత్వానీ కేసులో వైఎస్సార్సీపీ నేత కుక్కల విద్యాసాగర్‌కు వచ్చేనెల 4 వరకు రిమాండ్ విధించారు. నటి కాదంబరీ జెత్వానీ కేసులో దర్యాప్తులో వెలుగుచూసిన ఆధారాలు, వ్యక్తుల ప్రమేయాన్నిఆధారంగా నిందితులుగా చేరుస్తామని విజయవాడ నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు తెలిపారు. నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను దేహ్రాదూన్‌లో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై రైలులో అర్ధరాత్రి నగరానికి తీసుకొచ్చారు. ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ వద్దకు విద్యాసాగర్‌ను తీసుకెళ్లారు. అయితే తొలుత స్టేషన్ లోపలికి వెళ్లకుండా విజయవాడ వైపు వాహనాన్ని మళ్లించిన పోలీసులు, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో విద్యాసాగర్‌కు వైద్య పరీక్షలు చేయించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యాసాగర్‌ను తెల్లవారుజామున జడ్జి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ మేరకు వచ్చే నెల 4 వరకు జడ్జి రిమాండ్ విధించారు. విజయవాడ సబ్ జైలుకు నిందితుడు కుక్కల విద్యాసాగర్ తరలించారు.